అభివృద్ధి, సంక్షేమ పాలనే మా లక్ష్యం

ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం(ప్రకాశం చౌక్): అభివృద్ధి, సంక్షేమ పాలనే మా ప్రభుత్వ లక్ష్యం అని నియోజకవర్గంలో శరవేగంగా అభివృద్ధి పనులు చేశాము,చేస్తున్నామని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. బుధవారం పట్టణంలోని 22 వార్డులో రూ.32 లక్షలతో ఎండిఓ ఆఫీస్ రోడ్డు మహాత్మా గాంధీ విగ్రహం దగ్గర నుంచి యనమదుర్రు క్రాస్ బండ్ వరకూ సీసీ రోడ్డుకు, అలాగే 14,19 వార్డుల్లో రూ.40 లక్షలతో సింహాద్రి అప్పన్న గుడి వద్ద నుండి కిరాణా మర్చంట్స్ మీదుగా నాచువారి సెంటర్ రోడ్ వరకు బీటీ రోడ్డుకు ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అభివృద్ధి పథంలో భీమవరం పట్టణం, నియోజకవర్గం ఉందన్నారు. ఈ నాలుగేళ్లల్లో పట్టణంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేశామన్నారు. రోడ్లు, డ్రెయినేజీ సమస్యలు లేకుండా ప్రతి వార్డులో అభివృద్ధి పనులు చేశామన్నారు. ప్రతి వార్డుకు వెళ్లి అక్కడ సమస్యలను తెలుసుకుని వెంటనే ఆ సమస్యలను పరిష్కరించడంలో భాగంగా ప్రజాఅభీష్టం మేరకు అభివృద్ధి పనులు చేశామన్నారు. నూతనంగా జిల్లా కేంద్రం కావడం, విద్యా, వైద్య, వ్యాపార, వాణిజ్య రంగానికి భీమవరం నిలయంగా మారిన నేపథ్యంలో అటూ తూర్పుగోదావరి, కోనసీమ, కృష్ణా జిల్లా నుంచి కూడా ప్రజలు పెద్ద ఎత్తున తమ కార్యకలాపాల నిమిత్తం ప్రతిరోజు భీమవరం వస్తున్నారన్నారు. పట్టణానికి వచ్చేవారికి కూడా మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసే దిశగా ఇప్పటికే చర్యలు తీసుకున్నామని అన్నారు. పట్టణం అభివృద్ధికి తాను ఎమ్మెల్యేగా ఉన్నా నాడు-నేడు కూడా చిత్తశుద్ధితో పని చేశానని ఈ విషయం పట్టణ ప్రజలకు బాగా తెలుసున్నారు. పట్టణంలో ఏవార్డులోనైనా రోడ్లు, డ్రెయిన్ల సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలు సంక్షేమ,అభివృద్ధి ఫలాలను అందుకుంటున్నారన్నారు. అనంతరం సచివాలయ సిబ్బందితో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ సచివాలయానికి వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా పనిచేయాలని, ప్రజల సమస్యలపై తక్షణమే స్పందించే విధంగా పనిచేసి ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహ రాజు, ఏపీ క్రిస్టియన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు మేడిది జాన్సన్, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏఎస్.రాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, జేసీఎస్ కన్వీనర్ నల్లం రాంబాబు, మాదిరెడ్డి శ్రీనివాస్, గంటా సుందర్‌కుమార్, పాలపర్తి జోనా, గుంటి ప్రభు, నందమూరి ఆంజనేయులు, బాలజ్యోతి మూర్తి, మాదాసు రంగబాబు, మందరావు శ్యామ్‌సుందరబాబు, మానేపల్లి నాగేశ్వరరావు,షేక్ రబ్బానీ, చిగురుపాటి రాజు, కట్రెడ్డి సీతారామయ్య, రేలంగి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన పూజ చేస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

ప్రజల కష్టాలు తీరుస్తున్న వలంటీర్ వ్యవస్థ

డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు

కాళ్ల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆలోచనలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తూ ప్రజల కష్టాలు తీర్చేందుకు వలంటీర్ల వ్యవస్థ ఎంతో కృషి చేస్తుందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు తెలిపారు. కాళ్ల గ్రామంలో వలంటీర్లకు సేవామిత్ర, సేవారత్న అవార్డుల ప్రధాన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఎంపీడీఓ స్వాతి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పీవీఎల్ నరసింహరాజు మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో వలంటీర్ల పాత్ర ఎంతో ముఖ్యమన్నారు.ప్రభుత్వం తరపున వారికి అందాల్సిన అన్ని సదుపాయాలను నేరుగా అందిస్తున్న వలంటీర్లు వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ఒక భాగమన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో జన్మభూమి కమిటీలు చుట్టూ తిరగాల్సి వచ్చేదని గుర్తుచేశారు. కనీవినీ ఎరుగని రీతిలో సీఎం జగన్ మోహన్ రెడ్డి సచివాలయం వ్యవస్థ ద్వారా ప్రజల చెంతకే పరిపాలన తీసుకొచ్చారన్నారు. ఈ సందర్భంగా మండలంలోని కాళ్ళ, సీసలి, కోమటి గుంట, కోలనపల్లి, దొడ్డనపూడి, కాళ్లకూరు గ్రామాలకు చెందిన 109 వలంటీర్లకు పురస్కారాలు అందించడంతోపాటు దుశ్శాలువాలు, ప్రశంస పత్రాలు, పతకాలను అందించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పచ్చిగోళ్ళ సోమేశ్వరరావు, ఎంపీపీ పెన్మెత్స శిరీషవిశ్వనాథ రాజు, కాళ్ల,కలవపూడి సొసైటీల అధ్యక్షులు సుంకర భోగేశ్వరరావు, పెన్మెత్స ప్రసాదరాజు,పార్టీ మండలాధ్యక్షుడు గణేశ్న రాంబాబు, గనిశెట్టి పండరీకాంక్షుడు గంట బాలు, మాదాసు అబ్బులు, వేగేశ్న విజయ రామరాజు, గుండా సాయి, బోనం శివకుమార్, బిళ్ళకుర్తి ధనలక్ష్మి, వడ్డీ కాసులు, గోళ్ళ నాగేశ్వరరావు, నిమ్మల వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు



ఉండిలో ఎంపీపీ శ్రీహరినారాయణరాజును సత్కరిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్

జగన్ పాలనలోనే అభివృద్ధి

ఉండి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలోనే నియోజకవర్గంలో అభివృద్ధి జరుగుతుందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు.ఉండి ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు రాష్ట్ర ఎంపీపీల సంక్షేమ సంఘ ఉపాధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా బుధవారం ఉండి మండల పరిషత్ సమావేశ హాలులో ఆయనకు ఎంపీటీసీలు,సర్పంచ్‌లు,అధికారులు ఘన సత్కారం చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీవీఎల్ ఎంపీపీని సత్కరించి మండల అభివృద్ధి మరింత కృషి సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు రణస్తుల కనకదుర్గ,వైస్ ఎంపీపీలు కనకదుర్గ,దత్తాల సుజతరాణీ, ఎంపీడీవో ఏవీ అప్పారావు,ఏడీఏ కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వేగంగా వంతెన నిర్మాణం

ఉండి: ఉండిలో చిన్నవంతెన సెంటర్‌లో రైల్వేస్టేషన్‌కు వెళ్లే దారిలో ఉండి కాలువపై ఉన్న వంతెన శిథిలావస్థ దశకు చేరుకోవడంతో డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉండి సెంటర్‌లోని పెద్ద వంతెన మాదిరి చిన్నవంతెన కూడా అత్యంత అవసరమన్నారు.సుమారు 5 వార్డుల ప్రజలకు ఏకైన పెద్ద రహదారిగా ఉన్న ఈ వంతెన శిథిలావస్థకు చేరుకున్న సంగతి స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు తన దృష్టికి తేవడంతో దాని నిర్మాణానికి చర్యలు తీసుకున్నామన్నారు. ఉపసర్పంచ్ గొట్టుముక్కల కల్యాణ్‌వర్మ,బ్యాంక్ డైరెక్టర్ కరిమెరక శివనాగరాజు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలి

కాళ్ల: రియల్ ఎస్టేట్ పేరిట పంచాయతీ ఆదాయానికి గండికొట్టడంతోపాటు, సమీపంలోని ప్రభుత్వ భూమిని ఆక్రమించుకుని వ్యాపారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలని బొండాడ గ్రామ ఉప సర్పంచ్, వైఎస్సార్సీపీ నాయకులు ప్రసన్నకుమార్, పలువురు వార్డు సభ్యులు కోరారు. కాళ్ల మండలం బొండాడ గ్రామంలో పంచాయతీ బోర్డు అనుమతులు లేకుండా వేసిన అనధికార లేఔట్ వద్ద పంచాయతీ బోర్డు సభ్యులతో కలిసి బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో 2.56 ఎకరాల్లో పంచాయతీ, రెవెన్యూ అనుమతులు లేకుండా ఓ రియల్టర్ లేఔట్ నిర్మించారన్నారు. అంతే కాకుండా సెంటు భూమి రూ.3 నుంచి 5 లక్షలు రేట్లకు ప్లాట్లు విక్రయిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఏ స్థిరాస్తి వెంచర్ లో అయినా మొత్తం స్థల విస్తీర్ణంలో పంచాయతీకి వదలాల్సిన 10 శాతం కామన్ సైట్ వదలకపోవడమే కాకుండా, లేఔట్ ని ఆనుకుని ఉన్న లక్షలాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూమి ఆక్రమించుకుంటున్నారని ఆక్రమణకు గురైన స్థలం సుమారు 20 సెంట్లు ఉంటుదని వారు స్పష్టం చేశారు. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం విచారకరమన్నారు.దీని వల్ల పంచాయతీ, ప్రభుత్వానికి రావాల్సిన లక్షలాది రూపాయలు ఆదాయం రాకుండా పోతుందన్నారు. దీనిపై ఇప్పటికే పంచాయతీ, రెవెన్యూ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. సంబంధిత ఉన్నత అధికారులు స్పందించి సదరు వ్యాపారిపై చర్యలు తీసుకుని ప్రభుత్వ భూమిని కాపాడాలని వారు కోరారు. ఈ సమావేశంలో మేకా వెంకన్న బాబు, బొండాడ ప్రసాద్, మేకా వర్రాజు పాల్గొన్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణ ను వివరణ కోరగా గ్రామంలో ఏర్పాటు చేసిన లేఔట్‌కు ఏవిధమైన పంచాయతీ అనుమతులు ఇవ్వలేదన్నారు. అనధికారికంగా ఏర్పాటు చేసిన లేఔట్ యాజమాన్యానికి నోటీసులు జారీ చేశామన్నారు. అంతేకాకుండా సదరు ప్రాంతంలో పంచాయతీ హెచ్చరిక బోర్డులు కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు.



బొండాడలో అనాధికార లేఔట్‌ను చూపిస్తున్న పంచాయతీ బోర్డ్ సభ్యులు

వలంటీర్లకు రేపు సన్మానం

పాలకోడేరు: పాలకోడేరు మండలంలోని గ్రామ వలంటీర్లకు శుక్రవారం నుంచి 4 రోజులపాటు సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పాలకోడేరు ఎంపీడీఓ నూకల మురళీ గంగాధరరావు తెలిపారు. శుక్రవారం ఉదయం పది గంటలకు కోరుకొల్లులోని వలంటీర్లకు గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద, శనివారం సాయంత్రం 4 గంటలకు విస్సాకోడేరు, గొరగనమూడి , పెన్నాడ, శృంగవృక్షం గ్రామాల్లోనీ వలంటీర్లకు శృంగవృక్షం ,ఆర్య వైశ్య కల్యాణమండపంలో , 29 న సాయంత్రం 4 గంటలకు పాలకోడేరు మండల పరిషత్ సమావేశ మందిరంలో పాలకోడేరు, కుముదవల్లి, గరగపర్రు గ్రామాల వలంటీర్లకు, 30న సాయంత్రం 4 గంటలకు మోగల్లులోని ఏఎస్ఆర్ మెమోరియల్ హాల్ లో మోగల్లు వలంటీర్లకు సన్మానం జరుగుతుందని ఎంపీడీఓ నూకల మురళి గంగాధరరావు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు ముఖ్య అతిథిగా పాల్గొంటారని పేర్కొన్నారు.

క్రికెట్ పోటీల్లో విజేత జక్కరం

కాళ్ల: మండలంలోని జక్కరం గ్రామంలో గత 4 రోజులుగా జరుగుతున్న జక్కరం ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీల్లో జక్కరం పేదపేట టీమ్ విజేతగా నిలిచింది. కాళ్ల మండలం జక్కరం గ్రామంలో సింగపూర్ అప్పలరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ బుధవారంతో ముగిసింది. ఫైనల్ మ్యాచ్‌లో ఆకివీడు డీఎస్పీ టీమ్‌పై జక్కరం పేదపేట టీమ్ విజయం సాధించి విజేతగా నిలిచింది. ఈ టీమ్‌కి సుందరం కెప్టెన్‌గా వ్యవహరించారు. రన్నరప్ గా ఆకివీడు టీమ్, 3వ స్థానంలో ఆకివీడు వర్మ బ్రదర్స్ టీమ్ నిలిచింది. మొదటి బహుమతి గ్రామానికి చెందిన మంతెన రామరాజు రూ.30 వేలు, రెండో బహుమతి మంతెన సుబ్బరాజు, కమిటీ సభ్యులు రూ.20 వేలు, మూడో బహుమతి గుడ్ల మధుసూదనరావు, గుర్రం రత్నం రూ.10 వేలు అందించారు. నిర్వాహకులు కొల్లాబత్తుల పాలు, జి.దావీదు, ఎస్.మురళీ, పి.రవి, పి.ఆనందరావు పర్యవేక్షించారు.



క్రికెట్ పోటీల్లో విజయం సాధించిన టీమ్ సభ్యులు

ప్రజా సమస్యలను ముందే గుర్తించాలి

ఉండి: మండలంలో ప్రజలుపడుతున్న ఇబ్బందులు,సమస్యలు ఏవైనా ఉంటే వారు ఫిర్యాదు చేసే వరకూ ఎదురుచూడకుండా ముందుగానే గుర్తించి పరిష్కరించాలని ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు అన్నారు. బుధవారం ఉండి మండల పరిషత్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండలంలోని ప్రతీ గ్రామంలోను ఎలాంటి సమస్యలు లేకుండా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఎప్పటికప్పుడు ఆరా తీయాలన్నారు. వాటి పరిష్కారానికి సచివాలయానికి సమాచారం అందించి సంబంధిత అధికారికి వివరాలు అందించాలన్నారు. సాధ్యమైనంత త్వరగానే సమస్యలను పరిష్కరించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు ఇరిగేషన్, డ్రెయిన్ సమస్యలను సభ దృష్టికి తెచ్చారు. వాటిపై అధికారులు దృష్టి సారించి పరిష్కరించాలని ఎంపీపీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు రణస్తుల కనకదుర్గ, వైస్ ఎంపీపీలు కనకదుర్గ, సుజాతరాణి, ఎంపీడీఓ ఏవీ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



మండల పరిషత్ సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీహరినారాయణరాజు

చురుగ్గా పంటబోదె తవ్వకం పనులు

మొగల్తూరు: మండలంలోని పలు గ్రామాల్లో పంట బోదెతవ్వకం పనులు చురుగ్గా సాగుతున్నాయి. వారతిప్ప, కొత్తోట, కాళీపట్నం తూర్పు, కెపిపాలెం నార్త్, పేరుపాలెం నార్త్, సౌత్ గ్రామాల్లోని పంట బోదె తవ్వకం పనులు చేపట్టారు. బుధవారం వారతిప్ప గ్రామంలో చేపట్టిన తవ్వకం పనులతో పాటు మస్తర్‌ను ఏపీఓ వై శ్రీనివాస్ పరిశీలించారు.

నేడు డయల్ యువర్ డీఎం

నరసాపురం: ఆర్టీసీ ప్రయాణికుల సమస్యల పరిష్కారం కోసం గురువారం ఉదయం 11 గంటలు నుంచి 12 గంటలు వరకూ డయల్ యువర్‌డీఎం కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు నరసాపురం ఆర్టీసీ డీఎం ఎస్ సుబ్బన్నరెడ్డి చెప్పారు. నరసాపురం డిపో పరధిలోని గ్రామాల్లోని ప్రజలు తమ సమస్యలు, సూచనలను 99592 2548కు ఫోన్ చేసి తెలియజేయాలని చెప్పారు.

నిస్వార్థ సేవలకు ప్రతిరూపం వలంటీర్లు

ఆకివీడు: నిస్వార్థ సేవలకు ప్రతి రూపంగా రాష్ట్ర వలంటీర్ల వ్యవస్థ ఉందని జెడ్పీటీసీ సభ్యుడు వేగేశ్న వెంకట్రాజు (యండగండి శ్రీను) చెప్పారు. మండలంలోని చినకాపవరం గ్రామంలో బుధవారం పెదకాపవరం, చినకాపవరం, గుములూరు, అప్పారావు పేట, తరటావ గ్రామాలకు చెందిన వలంటీర్లకు సతాకర, అవార్డు ప్రధాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న యండగండి శ్రీను మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల్ని స్వార్థం లేకుండా అందజేస్తూ, ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా వలంటీర్లు ఉన్నారని చెప్పారు. ప్రభుత్వం ఇచ్చే గౌరవ వేతనంతో సేవలందిస్తూ, వారి జీవన విధానాన్ని గడుపుకుంటున్నారని చెప్పారు. త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ మాట్లాడుతూ ప్రజలకు నిస్వార్థ సేవలను అందజేయాలనే ఆశయంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి వలంటీర్ల వ్యవస్థను ప్రవేశ పెట్టారని చెప్పారు. ఇన్‌చార్జి ఎంపీడీఓ ఎస్.శ్రీకర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు కఠారి జయలక్ష్మీ, గృహ సారధుల మండల కన్వీనర్ పుప్పాల పండు, జి.ధనరాజు, సర్పంచ్‌లు నాతిరెడ్డి ఆదిలక్ష్మీ, కోట అనంతలక్ష్మీ, చిట్టిబాబు, ఎన్.రామరాజు, నాయకులు నాతిరెడ్డి అన్నవరం, ఊసల ఆదాం, అల్లూరి తమ్మిరాజు, కత్తుల శ్రీనివాస్, కఠారి రామకృష్ణ, కేశవరావు, మందలంక జాన్ వెస్లీ పాల్గొన్నారు.



చినకాపవరంలో వలంటీర్లకు అవార్డులు అందిస్తున్న దృశ్యం

31న సోమేశ్వరస్వామి ఆలయ పునర్నిర్మాణం



సమావేశంలో మాట్లాడుతున్న ఆలయ పాలకవర్గ సభ్యులు

నరసాపురం రూరల్: ఎల్బీచర్ల గ్రామంలో అత్యంత పురాతన ఆలయంగా ప్రసిద్ధి కెక్కిన శ్రీపార్వతీ సోమేశ్వరస్వామివారి ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమం ఈ నెల 31వ తేదీన చేపట్టనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ అయ్యగారి గోపాల కృష్ణమోహనరావు పేర్కొన్నారు. బుధవారం ఆలయ ప్రాంగణం వద్ద ఆలయ పాలకవర్గం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఆలయ ఎంతో కాలంగా శిథిలావస్థకు చేరుకోవడంతో గత పుష్కరాలనుండీ ఆలయ పునర్నిర్మాణం కోసం ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. చిన్నపాటి వర్షానికే ఆలయంలోకి నీరుచేడం వంటి వాటితో తరచూ భక్తులు ఇబ్బందులు పడేవారు. అయితే ఎట్టకేలకు చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు, మంత్రి కొట్టు సత్యనారాయణ కృషితో రూ.70 లక్షల వ్యయంతో ఈనెల 31న శాస్త్రోక్తంగా ఆలయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. ప్రముఖ సిద్ధాంతి కాళ్లకూరి దుర్గా ప్రసాద్ సిద్ధాంతి నేతృత్వంలో ఆగమ శాస్త్రం ప్రకారం ఆలయ నిర్మాణం ఉటుందన్నారు. భక్తులు, గ్రామస్తులు అంతా ఈ ఆలయ పునర్నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పాలకవర్గ సభ్యులు కోరరారు. ఈ కార్యక్రమంలో ఈఓ కొండవీటి రామచంద్రరావు, గుబ్బల భాను, ట్రస్ట్‌బోర్డు సభ్యులు గంధం రమేష్, అందే నర్సింహరావు, పెదపట్నం ఉమా మహేశ్వరి, సంగాని పద్మ, కొండా సోమేశ్వరరావు, మంచిలిపురుషోత్తమశర్మ, బొడ్డు ఆశీష్‌కుమార్ తదితరులు ఉన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
భీమవరం డివిజన్
90102 23729
Office mail : tpgadvt@gmail.com

క్లుప్తంగా

క్రీస్తు మార్గంలో పయనించాలి



మెంటేవారితోటలో మాట్లాడుతున్న పుష్పరాజ్

సాక్షి, భీమవరం: ఏసుక్రీస్తు మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షుడు నన్నేటి పుష్పరాజ్ అన్నారు. భీమవరం పట్టణం మెంటేవారితోటలో పాస్టర్ నేతల జ్ఞాన ప్రకాష్ ఏర్పాటు చేసిన క్రైస్తవ మహాసభలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. దేవునిపై భక్తి,శ్రద్ధలు కలిగి ఉంటే దేవుని ఆశీస్సులు మెండుగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో పాస్టర్ యు.రమేష్, నేతల సాల్మన్‌రాజు, మాలమహానాడు రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి నన్నేటి నాగరాజు, జిల్లా అధ్యక్షుడు నేతల సువర్ణ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉండిలో అన్నసమారాధన



ఉండిలో ఆంజనేస్వామి ఆలయం వద్ద అన్నసమారాధన నిర్వహిస్తున్న దృశ్యం

ఉండి: హనుమద్ జయంతి ఉత్సవాల ముగింపు వేడుకల్లో భాగంగా ఉండి సెంటర్‌లో ఉన్న పంచముఖ దాసాంజనేయస్వామి ఆలయం వద్ద బుధవారం అన్నసమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఉండి, కలిసిపూడి, చెరుకువాడ, పాములపర్రు, ఎన్నార్పీ అగ్రహారం, వాండ్రం , మహదేవపట్నం, వెలివర్రు, చిలుకూరు తదితర గ్రామాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆలయానికి వచ్చే స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించే భక్తుల కోసం కమిటీ ప్రతినిధులు ఏర్పాట్లు చేశారు.

గ్రంథాలయాల్లో వేసవి విజ్ఞాన శిబిరాలు



భీమవరంలో వేసవి విజ్ఞాన శిబిరంలో పాల్గొన్న విద్యార్థులు

సాక్షి, భీమవరం: భీమవరం వైఎస్సార్ శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా బుధవారం పుస్తక పఠనం , పుస్తక సమీక్ష, కథలు చెప్పడం, డ్రాయింగ్, యోగ, నృత్యం వంటి వాటిపై శిక్షణ ఇచ్చారు. అలాగే సోదరుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అలయన్స్‌క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ సౌత్‌మల్లీపుల్ సభ్యుడు కె.భవానీసీతల్ మాట్లాడుతూ ప్రపంచమే ఒక పెద్ద కుటుంబమని బాల్యం నుంచి సోదర ప్రేమ పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఎస్ వెంకటేశ్వర రావు, చదువరుల సంఘం అధ్యక్షుడు అరసవల్లి సుబ్రహ్మణ్యం, డి.రామనాగేశ్వరరావు, చెరుకువాడ రంగసాయి, కలిగొట్ల గోపాలశర్మ తదితరులు పాల్గొన్నారు.

ఆగని చెరువుల తవ్వకం పనులు



కుప్పనపూడిలో అనుమతిలేని చెరువులో ట్రాక్టర్లతో మట్టి పనిచేస్తున్న దృశ్యం

ఆకివీడు: మండలంలోని పలు గ్రామాల్లో అనుమతులు లేకుండా కొత్త చెరువుల తవ్వకం యథేచ్ఛగా కొనసాగుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. కుప్పనపూడి గ్రామంలో ఇటీవల ఆర్డీఓ దాసి రాజు అనుమతి లేని చెరువు తవ్వకంపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన విషయం విధితమే. అదే చెరువులో బుధవారం ట్రాక్టర్లతో బ్లేడ్ పనులు కొసాగిస్తున్నారని సరిహద్దు రైతు మోటుపల్లి రాజు మండల రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఆర్డీఓ హెచ్చరించినప్పటికీ మండల రెవెన్యూ అధికారులు చెరువు తవ్వకం పనుల్ని నిలుపుదల చేయడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తానని ఆయన విలేకరులకు తెలిపారు.

ఎంఎల్‌హెచ్‌పీల సమస్యలు పరిష్కరించాలి

పాలకొల్లు అర్బన్: డాక్టర్ వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లలో పనిచేస్తున్న మిడ్‌లెవిల్ ప్రొవైడర్స్ (కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్) సమస్యలు తక్షణం పరిష్కరించాలని కోరుతూ బుధవారం లంకలకోడేరు పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డా. అడ్డాల ప్రతాప్‌కుమార్‌కి వినతిపత్రం అందజేశారు. ఎన్‌హెచ్‌ఎంలో పనిచేస్తున్న వారికి ఇస్తున్న మాదిరిగానే తమకు కూడా పెరిగిన జీతాలు చెల్లించాలని కోరారు. ఆరోగ్యవిస్తరణాధికారి గుడాల హరిబాబు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ జీవీ ప్రశాంతి, పి.సుజాత, బి.రాజశ్రీ, ఇ.స్రవంతి, బి.దేవి తదితరులు పాల్గొన్నారు.

జూన్ 1 నుంచి పశు బీమా పథకం అమలు

భీమవరం అర్బన్: జూన్ 1 నుంచి వైఎస్సార్ పశు బీమా పథకం ద్వారా పశు పెంపకం దారులను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం చేపడుతుందని మండల పశు వైద్యాధికారి పి.పుండరీబాబు గురువారం తెలిపారు. ఇప్పటికే పశు పెంపకందారులను ప్రోత్సహించేందుకు సబ్సిడీపై విత్తనాలు, లీటర్ ధర పెంపు, సబ్సిడీపై మినీ గోకుల్ షెడ్లు ఇలా ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని తెలిపారు.

నేడు విస్సాకోడేరులో జగనన్న కాలనీకి శంకుస్థాపన

సాక్షి, భీమవరం: పట్టణంలోని విస్సాకోడేరు జగనన్న కాలనీ లేఔట్‌లో రూ.3.69 కోట్లు వ్యయంతో నిర్మించే గ్రావెల్ రోడ్డుకు ఈ నెల 25న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ శంకుస్థాపన చేయనున్నట్లు వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ తోట భోగయ్య చెప్పారు. గురువారం ఉదయం 9 గంటలకు నిర్వహించే శంకుస్థాపన కార్యక్రమంలో కలెక్టర్ పి.ప్రశాంతి పాల్గొంటారని వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని భోగయ్య పిలుపునిచ్చారు.

రేపు లయన్స్ గోల్డెన్ జూబ్లీ



లయన్స్ గోల్డెన్ జూబ్లీ స్థూపం వద్ద విలేకర్లతో మాట్లాడుతున్న ఆర్గనైజింగ్ కమిటీ ప్రతినిధులు

ఆకివీడు: సేవల్లో మేటిగా ఉన్న ఆకివీడు లయన్స్ క్లబ్ ఏర్పడి 50 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా గోల్డెన్ జూబ్లీ కార్యక్రమాన్ని ఈ నెల 26న నిర్వహిస్తున్నట్లు లయన్స్ జిల్లా మాజీ గవర్నర్, ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ ఎంవీ సూర్యనారాయణరాజు చెప్పారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్థూపం వద్ద ఆయన మాట్లాడుతూ లయన్స్ ఆకివీడు క్లబ్ ఏర్పడిన తరువాత పట్టణంలో గ్రంథాలయం, వాటర్ ప్లాంట్, పాఠశాల, ఆసుపత్రి, కైలాస నిలయం, ఫ్రీజర్ బాక్సు, వాహనం, తదితర శాశ్వత సేవా కార్యక్రమాలతో పాటు పలు సేవలందించామని చెప్పారు. క్లబ్‌తో పాటు కొత్తగా మరో నాలుగు క్లబ్‌లను ఏర్పాటు చేశామని చెప్పారు. లయన్స్ క్లబ్ ద్వారా సేవలందించేందుకు దాతలు అధిక సంఖ్యలో ముందుకు వచ్చారన్నారు. గోల్డెన్ జూబ్లీ సందర్భంగా నూతనంగా నిర్మించిన భవనంలో ప్రత్యేక వైద్యులతో వైద్య సేవలందిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా లయన్స్ మాజీ గవర్నర్లకు, డీజీ టీమ్ ప్రతినిధులను సత్కరిస్తారని చెప్పారు. కార్యక్రమంలో రీజియన్ చైర్‌పర్సన్ ఆర్వీ ఎస్.నారాయణ, పీవీ.మురళీకృష్ణంరాజు, గుర్రం శ్రీనివాసరావు, సన్నిధి రామవెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

డీఎన్నార్ మహిళా కళాశాలకు రూ.లక్ష విరాళం

పాలకొల్లు అర్బన్: పట్టణంలోని డీఎన్నార్ డిగ్రీ మహిళా కళాశాలకు వసతుల మెరుగుదల కోసం వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట్రామరాజు రూ.లక్ష విరాళం ప్రకటించారు. ఈ విరాళాన్ని వసుధ ఫౌండేషన్ కన్వీనర్ పెన్మెత్స బుద్ధరాజు బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ డి. పి శోభారాణికి అందజేశారు. కళాశాలకు విరాళం అందజేసిన ఫౌండేషన్ చైర్మన్ వెంకట్రామరాజుకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సి.రవిశంకర్, పి.అమిత తదితరులు పాల్గొన్నారు.